



సుఫల అక్షరం
www.aksharamtelugudaily.com
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం 25, సెప్టెంబర్ 2025 పేజీలు : 5


# వరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) కూసుమంచి:** చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ ˘వారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలం హట్యాతండా లో పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 150 మీటర్ల క్రింద పెద్ద గండి పడిందని యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చామని, క్రింద ఉన్న యూటి వాల్ నీటిలో ఉండటం వల్ల డ్యామేజ్ కావడం, దీనిని అధికారులు గ్రహించలేని కారణంగా నీటి విడుదల చేస్తే యూటి కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ కారణాల వల్ల దిగువున ఉన్న రైతులకు సాగునీటి సరఫరా రెండు మూడు రోజులు ఆలస్యమైందని, యుద్ధ ప్రాతిపదికన గత 2 రోజుల నుంచి అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి మరమ్మతు పనులు చేశారని మంత్రి తెలిపారు. మంగళవారం ఉదయం 500 క్యూసెక్కుల నుంచి మొదలు పెట్టి పెంచుకుంటూ మధ్యాహ్నం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పూర్తి స్థాయిలో 3200 క్యూసెక్కుల నీటి విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు. దేవుడి దయ వల్ల మిగతా2 లో..

## జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం..
- నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన...
- ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు...
- అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఉమ్మడి ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు
- ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణంపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం అంశంపై, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ మిగతా 5 లో..



## కబ్జా భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి

- ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలి..
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు..
- ఖమ్మం నగరంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

2లో..






తెలంగాణలో త్వరలోనే మరో కొత్త రాజకీయ పార్టీ.. భారీ ఉద్యమంతో ప్రజల ముందుకు..! 2లో..

తెలంగాణలో రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటికే.. రాజకీయ పార్టీల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనేలా తయారయ్యాయి. సంచలన ఆరోపణలు, సవాళ్లతో రాజకీయ పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే.. మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుబోసుకోనున్నట్లు తెలుస్తోంది. అది కూడా బీసీ నినాదంతో రానుంది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేసిన ప్రకటన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

- అక్షరం ప్రతినిధి హైదరాబాద్

## గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- మద్దతు ధరపై చివరి గింజ వరకు పెసర్లను కొనుగోలు చేయాలి..
- టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్టాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

5లో..



# కబ్జా భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం :** ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమా లను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవా యిగూడెం లో 200.00 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని, టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపన చేసుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పోజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికీ అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశుభ్రమైన ప్రదేశాలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మరోమారు సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, 2 పంటలకు సరిపడా సాగునీరు ప్రాజెక్టులలో ఉందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 పంటలకు నీళ్లు విడుదల చేస్తుందని అన్నారు. వరదల వల్ల వచ్చిన ఉపద్రవంతో ఆశించిన దాని కంటే రెండు, మూడు రోజులు సాగునీరు అందించడం ఆలస్యమైందని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

ప్రధానాంశాలు:

తెలంగాలో త్వరలోనే మరో కొత్త రాజకీయ పార్టీ

బీసీ నినాదంతో పురుడుపోసుకోనున్న కొత్త పార్టీ

రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య సంచలన ప్రకటన

తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ!

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఎంఐఎం, టీజేఎస్, కమ్యూనిస్ట్ లాంటి పార్టీలు ఉండగా.. ఇంకా చిన్న చిన్న పార్టీలు చాలానే ఉన్నాయి. కాగా.. ఇప్పుడు మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకునే అవకాశం ఉంది. అది కూడా బీసీ నినాదంతో రానున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు.. రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు తెరతీశాయి. త్వరలో.. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయని.. తప్పకుండా పార్టీ పెడతామని ఆర్ కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ పార్టీ పెట్టాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో పరిశీలనలో ఉందని.. సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పుకొచ్చారు.

ఇటీవల హైదరాబాదులో జరిగిన సమావేశంలో

అఖిలపక్ష, బీసీ కుల సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించగా.. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంత రావు, పలువురు బీసీ కులసంఘాల నాయకులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో మాట్లాడిన ఆర్ కృష్ణయ్య.. గతంలో 10 మంది బీసీ నాయకులు పార్టీ పెట్టినా విజయవంతం కాలేకపోయారని.. ఈసారి తాము మాత్రం సరైన సమయం చూసి పెడతామని ప్రకటించారు. మరోవైపు.. కాంగెస్ ప్రభుత్వం.. తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో బీసీల పోరాటాన్ని వక్రీకరించారన్నారు. ఈసారి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకోకపోతే.. అసలు రిజర్వషన్లే లేకుండా చేస్తారని హెచ్చరించారు

కులగణన విషయంలో ప్రభుత్వం జీవో ఇస్తే.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే.. ఎలా వ్యవహరించాలన్న విషయాన్ని.. ముందుచూపుతో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్లోని స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టులో దాఖలైన అన్ని కేసుల్లో బీసీలకు వ్యతిరేకమైన తీర్పే వచ్చిందని గుర్తు చేసిన కృష్ణయ్య.. తెలంగాణలోనూ అలాంటి ప్రమాదం ఉందని తెలిపారు. అవసరమైతే.. రాష్ట్రంలో బంద్ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు.

తెలంగాణలో మరో భారీ ఉద్యమం వస్తే తప్ప రిజర్వేషన్లు సాధ్యం కావని ఆర్ కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. త్వరలో నిర్వహించబోయే సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్ల కోసం భారీ ఉద్యమమే రాబోతుందని కృష్ణయ్య చెప్పుకొచ్చారు. ఆ ఉద్యమ సెగ కేంద్ర ప్రభుత్వానికి కూడా తాకబోతుందని ఆర్ కృష్ణయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు.

## డిగ్రీ లో ఫెయిల్ కావడంతో యువకుడి ఆత్మహత్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 24:** డిగ్రీ పరీక్షలో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపనికి గురై క్షణికావేశంలో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వెల్ది గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన రాపాక దిలీప్(22) హన్మకొండలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ ఫలితాలు వెల్లడి కాగా, డిగ్రీ పరీక్షలో అతను ఫెయిల్ అయ్యాడు. దీంతో తీవ్ర మనస్థాపనికి గురైన దిలీప్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో మంగళవారం మృతి చెందాడు, మృతునికి తల్లి విజయ, అక్క దివ్య ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు

## స్నేహితుని కుటుంబానికి చేయూత 21 వేలు ఆర్థిక సాయం...



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 24(అక్షరం న్యూస్) :** స్నేహితుడు చనిపోవడం బాధాకరమని మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మృతి కుటుంబానికి అండగా నిలవాలని కృతనిచ్చేయంతో ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్న హమాలి సంఘం సభ్యులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందాడు ఎలాంటి ఆస్తు పాస్తులు లేక తనతోటి అమాలి పని చేస్తూ ఆడుతూ పాడుతూ అందర్నీ ఉత్సాహపరుస్తూ తమలో ఒకరైన శ్రీనివాస్ మృతి చెందడంతో అమాలి సంఘం నాయకులు కొంత ఆవేదనకు గురయ్యారు నిరుపేద కుటుంబమైన మృతుడి శ్రీనివాస్ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 21 వేల రూపాయలు కుటుంబానికి అందించి మృతుని కుటుంబానికి బాసటగా నిలిచిన హమాలి సంఘం సభ్యులు మరియు గ్రామానికి చెందిన గాజుల కుమార్ ఒక క్వింటల్ బియ్యం 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన.పలువురిని గ్రామంలో ప్రజలంతా అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా హమాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ, మాతోటి కలివిడిగా తిరిగి ఎంతో ఆప్యాయతకు ఉండేవాడని అతను మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు ఏదో మాకు తోచిన సాయం చేయడం ఆనందంగా ఉందని ఇంకా ఎవరైనా దాతలు ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మాలాంటి నిరుపేదలకు ఆర్థిక సాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ పల్కల కరుణాకర్ రెడ్డి.ఉప్పల ఓదెలు.నాగపూర్ కుమార్.తో కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణపురంలో పత్తి పంట క్షేత్ర ప్రదర్శన



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 24:** మండలంలోని శ్రీమన్నారాయణ పురం లో గ్రామంలో మంగళవారం ఐ ఏ ఎల్ ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి పంటను క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు కంపెనీ మేనేజర్ భీష్మచారి అవగాహన కల్పించారు. ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ అయిన షైన్వా ఎహెర్క్యుల్స్ వాడడం వల్ల పత్తిలో అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయనగర్‌లో పర్యటిస్తా

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్** : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. మార్కండేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తివాసులు ఎమ్మెల్యేను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరగా కాలనీలో పర్యటించి సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అభివృద్ధికి సానుకూలంగా ఉందని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని చేరువ చేస్తామని వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం చూపుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, కోట జగదీష్, పగిడిమర్రి సూర్యనారాయణ, ప్రస్తుత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీడెం రమేష్, కోట శ్యామ్ కుమార్, స్థానిక పెద్దలు భూసం కాళిదాస్, శిరందాసు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంగలి చంద్రయ్య, అంజయ్య, యూత్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, ప్రతినిధులు ఉడుత సురేష్, బాత్కు విజయకుమార్, శిరందాసు ప్రభాకర్, గంజి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు. ?

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి, 30, వేల రూ లు ఆర్థిక సహాయం

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 24 /అక్షరం న్యూస్:** సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు గాను 1,60,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసి ఉండగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డి చొరవతో, పట్నం అనుషా రెడ్డీ ఒక లక్ష ఆర్థిక సాయం అందించడం జరిగింది. మిగతా 60 వేల రూపాయలు అవసరం ఉండగా, ఎటపాకలో మేడ్వాయి కు చెందిన రామకృష్ణ రాజు ద్వారా వసుధ ఫౌండేషన్ వారికి,

19 -09 -24 న వ్రాత పూర్వకంగా అసోసియేషన్ సభ్యులు తెలియపరచడం జరిగింది.ఇంతకుముందు వసుధ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు సహాయం చేయటం అనేది లేకపోయినా కానీ, మోడెం వంశీ యొక్క ప్రతభ గురించి రామకృష్ణ రాజు మరియు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజు దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ రోజు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి 30 వేల రూపాయల ను హైదరాబాద్ వారి కార్యాలయం లో అందించడం జరిగింది. ఈ చెక్కును అందించినందుకు గాను, ఎటపాక రామకృష్ణ రాజు ని, వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజు ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలి

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు..**

**- 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 604 సైకిళ్ళ పంపిణీ..**

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 24 (అక్షరంన్యూస్):** కూసుమంచి : తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపు నిచ్చారు.మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి రూ. 23.50 లక్షల అంచనా విలువతో చేపట్టిన జిల్లా పరిషత్ హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పట్ల ప్రజలకు ఉన్న చులకన భావం మరిపించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు విశ్వసించి కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 936 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇది చాలా సంతోషమని, దీనికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు.

పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ కరెంట్ రెండు మూడు రోజులలో అందించడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకుని 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలు 604 మందికి సైకిళ్ళు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు.

పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రిల్లో మినరల్ వాటర్ ప్లాంట్ లను దసరా సెలవులు లోపు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్య, వైద్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు.

పాఠశాల శుభ్రం చేసేందుకు కార్మికులు లేక, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు గురవుతున్నామని హెడ్ మాస్టర్ లు తెలియజేసిన సమస్యను క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, అదేవిధంగా పాఠశాలను శుభ్రం చేసేందుకు ప్రతినెల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

కంప్యూటర్ విద్య కోసం టెక్నికల్ బృందం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, క్రీడలను సైతం తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, త్వరలో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

పిల్లలు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో పాఠశాలలకు తల్లిదండ్రులు పంపుతున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పిల్లలకు ఉంటుందని, మనం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కష్టపడి చదువుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని మంత్రి తెలిపారు.

లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో 5 రకాలుగా విద్య పై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరుపై ప్రతి రోజూ పర్యవేక్షణ, జవాబుదారీతనంతో పేరెంట్, టీచర్స్ మీటింగ్, స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ ప్రైవేట్ కంటే మెరుగ్గా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. వంద శాతం 10వ తరగతి పరీక్ష ఫలితాలు సాధన దిశగా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

అనంతరం 8 నుండి 10వ తరగతి చదువుతున్న కూసుమంచి మండలానికి చెందిన 102 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పాఠశాల హెచ్ఎం వీరస్వామి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.







# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రత్యేక చొరవ

**- కౌన్సిలర్ ఉషారాణి**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్నామని కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారద నికేతన్ లో స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ ఉషారాణి హాజరై విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పరిశుభ్రతపై అవగాహన లేనివారికి అవగాహన కల్పించాలని సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులను తరిమి కొట్టవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పూర్ణిమ, భరత్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు మంజుల, జనార్దన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తాం

**- బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్ :** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందు చూపుతో నిర్వహించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వివరించారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత థీంతో అజీజ్ నగర్ కేవీల్ యూనివర్సిటీ, దర్గా కలీజ్ ఖాన్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలలో మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చెత్తా చెదారం, గడ్డి మొక్కల తొలగింపు, మరుగుదొడ్లలో బ్లీచింగ్ చల్లి క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేరకు అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా, మేనేజర్ మంజులత, ప్రొఫెసర్ డాక్టర్ మల్లేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ దీప్తి, డిప్యూటీ ఈఈ యాదయ్య, అధికారులు రాజ్ కుమార్, శివ, నరేష్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లు, పర్యావరణ ఇంజనీర్ శ్రావణ్, శానిటరీ జవాన్లు సురేష్, మల్లేష్, సుభాష్, వెంకటేష్, యాదగిరి, రాము, శ్రీధర్, శ్రీనివాస్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి




**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ సెప్టెంబర్ 24/ అక్షరం న్యూస్ :** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవలో కూడా ముందుండాలని పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ కోరారు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం దినోత్సవంను ప్రభుత్వ డిగ్రీకళాశాల పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని తద్వారా వారు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలను రూపుమాపాలని తెలియజేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ మాజీ జిల్లా అధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ దేను మనము ప్రతి సంవత్సరం సెప్టెంబరు 24వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని దీనిని 1969 సంవత్సరంలో జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ లోగోలో ఉన్నటువంటి చక్రం ఒడిస్సా లోని కోణార్క్ సూర్యదేవాలయానికి సంబంధించిన రథచక్రం అని దీనిలో 8 ఆకులు ఉంటాయని ఎనిమిది ఆకులు ఒక్కొక్కటి మూడు జాములు తో సమానమని ఆ విధంగా 24 గంటలు వస్తుందని అనగా ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ 24 గంటలు సమాజం యొక్క సేవలో ఉండాలని దాని అర్థం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా లోగో లో ఉన్నటువంటి ఎరుపు రంగు యువత యొక్క రక్తాన్ని తెలియజేస్తుందని వారు ఉడికే రక్తంతో ఉత్సాహంగా ఉంటారని వారు ఏ పనైనా అవలీలగా చేగులుతారని ఉత్సాహంతో చేయగలుగుతారని తెలియజేయడం జరిగింది మిగిలినటువంటి నేవీ బ్లూ రంగు సమాజం యొక్క సంక్షేమం గురించి తెలియజేస్తుందని వివరించడం జరిగింది. ఈ జాతీయ సేవ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం నోట్ మీ బట్ యు అనే నినాదంతో మొదలవుతుందని నేనే కాదు మీరు కూడా ఈ సమాజంలో భాగంగా ఉండాలని ప్రతి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే మాధవి సీనియర్ అధ్యాపకులు టి అరుణకుమారి డి రమేష్ డాక్టర్ స్వరూప రాణి పొరెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు పి శ్రీనివాస్ శ్రీదేవి విమల దీపిక మరియు ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగింది. కార్యక్రమం యొక్క ముగింపులో వ్యాసరచన పోటీలు వకృత్వ పోటీల్లో విజయం సాధించినటువంటి విద్యార్థి విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది.

## బీజేఎంసీలో పలు కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**- సామాజికవేత్త మల్లారెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ప్రయాణాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ విద్యా, సామాజికవేత్త, బహుజన సాహిత్య అకాడమీ బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు సంస్థ కేంద్ర కార్యాలయం బస్సు భవన్లో చీఫ్ ఆపరేషన్ అధికారి రవీందర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో ఇస్మాపూర్, సాయి బాబా నగర్ కాలనీ, డిఫెన్స్ కాలనీలతోపాటు ఓంనగర్ తదితర కాలనీలకు బస్సు సౌకర్యం లేదన్నారు. దీంతో ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన వివరించారు. సాయిబాబా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీల నుంచి మెహదీపట్నం, అరంఘర్, సికింద్రాబాద్, కోఠి, చేవెళ్ల, మొయినాబాద్ తదితర ప్రాంతాలకు కిస్మత్పూర్ కాళీ మందిర్ మీదుగా వందలాది మంది ప్రయాణాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు రవీందర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు ఆయన వివరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 24 / అక్షరం న్యూస్ :** విద్యార్థులు తన ఉపాధ్యాయులతో నిర్వహించుకునే ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని పూర్వ విద్యార్థి బొడ్డు నరేష్ తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని శివరాంపల్లి జెడ్పిహెచ్ఎస్ 1999-2000లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు.పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్లు సురేందర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, యాదయ్య, రామ్‌నాథ్ రెడ్డి, నాగయ్య, అరుణ, నరసింహ చారి, కిషన్, పడమటి శ్రీధర్ రెడ్డి, మంచుకొండ శ్వేత, జే.సంగీత, ఉమా సాగర్, టి.సుమలత, ఎం.మాధవి, ప్రభాకర్, రాజేష్, నరేష్, ఎంజీ శంకర్, రవిలు పాల్గొని ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు





**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల





వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారు.ఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్ద మద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

కాటమయ్య రక్షక కవచం కిట్టు వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

**మార్కెట్ యార్డు పరిశీలన...**

ఖమ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు.

**మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు**

పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ సాధు రమేష్ రెడ్డి,ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమాలత, కార్పొరేటర్ లు,ఎక్సైజ్,ఆర్ అండ్ బి., మార్కెటింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఖాన్ తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కుంభవృష్టి వరదల కారణంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్ధరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రెయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్ధించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు.లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుందని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు. వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి




సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ ను బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.